పైడిపల్లిలో జమ్మిపూజ చేస్తున్న కార్పొరేటర్ జన్ను షీభారాణీఅనిల్

పైడిపల్లిలో అంగరంగ వైభవంగా జమ్మిపూజ

పాల్గొన్న 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీభారాణీఅనిల్

కాశీబుగ్గ, అక్టోబర్ 24 : తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలను కాపాడి ముందు తరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీభారాణీఅనిల్ అన్నారు. సోమవారం 3వ డివిజన్ పైడిపల్లిలోని మధ్యగూడెం రచ్చబండ ప్రాంగణంలో దసరా వేడుకల్లో భాగంగా ఆమె జమ్మిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమిష్టిగా జమ్మిపూజ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వరంగల్ పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ జన్ను రాజయ్య, జన్ను రాంబాబు, వంక రవి, జన్ను సారంగపాణి(జేఎస్పీ), బోయిని రవి, ఈట్యాల శిరీషాసతీశ్, కరుణాకర్, ఎర్రోళ్ల భిక్షపతి, బాబు, మాస్, వినయ్, జన్ను సాంబయ్య, గజ్జెల కిరణ్, సంజీవ పాల్గొన్నారు.

కొత్తపేటలో..

నగరంలోని కొత్తపేటలోని గడిమైసమ్మ బురుజు సమీపంలో దసరా పండుగను పురస్కరించుకొని లంక రవి ఆధ్వర్యంలో జమ్మి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మొలుగూరి ఆనందం, బొజ్జం మాదవ్, లంకా రాజేందర్, నాగరాజు, సుధాకర్, కొత్తపెల్లి భిక్షపతి, కత్తుల రాజు, కందికొండ చేరాలు, లింగన్నపేట రవి, తుమ్మ రవి, నాగవరపు సుధాకర్ పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న పండితులు

వైభవంగా విజయదశమి వేడుకలు

- **అట్టహాసంగా సాగిన 'రావణ వధ'**
- **శమీపూజల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రజలు**
- **పోలీసు స్టేషన్‌లలో ఆయుధ పూజలు**

వర్ధన్నపేట/ఐనవోలు/హసన్‌పర్తి/రాయపర్తి, అక్టోబర్ 24 : విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. దసరా సందర్భంగా గ్రామాల్లోని బొడ్రాయి, బురుజుల వద్దకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు చేరుకుని సంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పూజలు చేసి ఆన పకాయ, యాటను బలిదానం చేశారు. శమీ పూజ అనంతరం జమ్మి ఆకులను ఒకరికొకరు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పాలపిట్ట దర్శనానికి గ్రామాల శివారులకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లలో ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద, కట్రాల, వర్ధన్నపేట పట్టణంలో రావణవధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వాహనాలకు అర్చకులతో పూజలు చేయించుకున్నారు. రాయపర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు సోమవారం విజయదశమి పర్వదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ కాలనీలో రావణ వధ కార్యక్రమం సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ 66డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ హాజరై మాట్లాడారు. చెడు పైన మంచి విజయం సాధించినందుకు గుర్తుగా ప్రజలు ఈ వేడుకలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఐనవోలు : మల్లన్న ఆలయంలో శమీపూజలో పాల్గొన్న ఈవో నాగేశ్వర్‌రావు, అర్చకులు

హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ చేస్తున్న పోలీసులు

కొత్తపేటలో జమ్మిపూజ చేస్తున్న స్థానికులు

రాయపర్తిలో పూజలు చేస్తున్న సర్పంచ్ నర్సయ్య

హసన్‌పర్తిలో రావణ పటాన్ని దహనం చేస్తున్న పాపిశెట్టి శ్రీధర్

ఐనవోలులో ఆయుధ పూజలో పాల్గొన్న ఎస్సై వెంకన్న

వర్ధన్నపేట : ఇల్లందలో అమ్మవారి శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

దేవీ శరన్నవరాత్రోత్సవాలు

పరిసమాప్తం

వర్ధన్నపేట/హసన్‌పర్తి/ ఐనవోలు, అక్టోబర్ 24 : దేవీ శరన్నవరాత్రి వేడుకలు మంగళవారం ఘనంగా ముగిశాయి. వర్ధన్నపేట మండల కేంద్రంతోపాటు ఇల్లంద, కట్రాలలో, హసన్‌పర్తి మండలంలోని పలు గ్రామాల్లో తొమ్మిది రోజులపాటు అమ్మవారు ఒక్కో అవతారంలో దర్శనమిచ్చారు. మంగళవారం అమ్మవారి శోభాయాత్రను ప్రధాన వీధుల్లో నిర్వహించి చెరువులలో నిమజ్జనం చేశారు. ఐనవోలు మండల కేంద్రంలోని భ్రమరాంబికాదేవి సోమవారం 'సిద్ధిధాత్రి' అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం నిజరూప దర్శనం అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే 'అరూరి' పరామర్శ

ఐనవోలు, అక్టోంబర్ 24 : మృతుల కుటుంబ సభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ పరామర్శించారు. మండలంలోని రాంనగర్ గ్రామ సర్పంచ్ బోయినపల్లి శ్రీనివాస్‌రావు సోదరుడు సురేశ్‌కుమార్, ఐనవోలు గ్రామ పంచాయతీ సిబ్బంది ఎర్ర(కుర్ర)స్వామి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, పీపీ శ్యాం సుందర్‌రావుతో కలిసి ఎంజీఎం మార్చురీలో ఉన్న మృతదేహాలను సందర్శించి, నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, సర్పంచులు కుమారస్వామి, బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ కొత్తూరి కల్పన, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, దేవదాసు పాల్గొన్నారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, అక్టోబర్ 24 : సకల దేవతల ఆశీస్సులతోనే సబ్బండ వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ఫలాలను అందజేస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖామాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. మంగళవారం మండలంలోని మైలారం, రాయపర్తి మండల కేంద్రాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాల సమీపంలో, మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని సర్వమతాలు, సకల కులాలకు సమ ప్రాధాన్యతను యిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరి ఆచార సంప్రదాయాలకు విలువనిస్తూ పండుగలన్నింటినీ ప్రభుత్వమే నిర్వహిస్తున్న ఘనత దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రానికే దక్కుతుందన్నారు. దుర్గామాత ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవడంతోపాటు శోభాయాత్రలు, నిమజ్జనాలను జాగ్రత్తగా చేపట్టుకోవాల్సిందిగా ఆయన నిర్వాహకులను కోరారు. కార్యక్రమాల్లో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగుకుమార్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఆయా గ్రామాల సర్పంచులు గారె నర్సయ్య, లేతాకుల సుమతీయాదవరెడ్డి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, గబ్బెట బాబు, పరుపాటి రవీందర్‌రెడ్డి, గూడెల్లి వెంకటయ్య, మహ్మద్ అఫ్రోపాషా, లేతాకుల మాధవరెడ్డి, బండ యాదగిరి, రంగు కుమార్, బాధ సుధాకర్, గుగులోతు భోజ్యానాయక్., గుగులోతు చంద్‌నాయక్, బాధ సారయ్య పాల్గొన్నారు.



రాయపర్తిలో దుర్గామాతకు పూజలు చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

మృతుల కుటుంబాలకు పరామర్శ

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన విశ్రాంత పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ గూడెల్లి యాకయ్య కుమారుడు, టీఎస్‌పీఎస్సీ కానిస్టేబుల్ గూడెల్లి రాజేశ్‌కుమార్ విద్యుదాఘాతంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. మండల కేంద్రంలోని మంగళివాడకు చెందిన నాయీబ్రాహ్మణుడు ఎనగందుల ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఎండీ నయీం, అక్బర్, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్‌యాదవ్, తౌడిశెట్టి రామారావు, ఉస్మాన్, అస్గర్, జేరి పోతుల కృష్ణ, ఎనగందుల శ్యాంసుందర్, యాదగిరి, మహేందర్, సందీప్‌కుమార్, సౌజన్య, భాగ్యమ్మ, భద్రమ్మ, కుమారస్వామి, సదానందం పాల్గొన్నారు.